

సఫ్దర్ నగర్‌లో స్టార్మ్ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

నాలా పనులను పరిశీలించిన కార్పొరేటర్

అల్లాపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్ నగర్‌లో కార్పొరేటర్ సబీహా బేగం బుధవారం పర్యటించారు. లక్ష్మీనగర్ నుంచి యూసుఫ్ నగర్ మీదుగా సఫ్దర్ నగర్ వరకు ప్రవహించే నాలాపై నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ నాలా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలంలో తలెత్తే వరద ముంపు సమస్యలకు ఈ స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌తో చెక్ పెట్టవచ్చన్నారు. వరద ముంపు సమస్య రాకుండా ముందస్తుగా ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎస్ఎస్‌డీపీ అధికారులు ఏఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈ. రాజ్యలక్ష్మితో కలిసి డివిజన్‌లో పర్యటించిన ఆమె స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, అస్లం బేగ్, బాబా, మల్లేష్, రాంబాబు పాల్గొన్నారు.



ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ఓల్డుబోయినపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. వంటిమామిడి వాగునుర్తి గ్రామంలో నూతనంగా ప్రారంభించిన రాములవారి గుడి ప్రారంభోత్సవం, పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారికి కానుకలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు, భక్తులు కార్పొరేటర్‌ను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్మాణం, ప్రారంభోత్సవానికి అందించిన సహకారాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, గడ్డం నర్సింగ్‌రావు, మనోహర్ యాదవ్, బుర్రి యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గాయత్రి నగర్‌లో బుధవారం కుక్క కాటుకు గురైన చిన్నారికి ధైర్యం చెబుతున్న స్థానికులు

అల్లాపూర్ డివిజన్‌లో వీధి కుక్కల బెడద

అల్లాపూర్, మే 21(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోంది. ఉదయం లేచి మార్నింగ్ వాక్‌కు వెళ్లేవారికి, ఆరుబయట ఆడుకుంటున్న చిన్నారుల పాలిట వీధి కుక్కలు శాపంగా మారుతున్నాయి. ఈ వారం మొదట్లో గాయత్రి నగర్ లైబ్రరీ పార్కు వీధిలో చరణ్ అనే బాలుడిని కుక్క కరవగా ఆ వీధివారంతా అప్రమత్తంగా ఉంటున్నారు. బుధవారం ఉదయం అదే కాలనీలోని హరిహరాది దేవస్థానం సమీపంలో ఓ చిన్నారిని మరో కుక్క కరిచింది. ఎండల తీవ్రతను గమనించిన మునిసిపల్ అధికారులు గత ఏడాది కుక్కల కోసం అక్కడక్కడా నీళ్ల ఏర్పాటు చేశారు. వీధి కుక్కలు దప్పికను తీర్చుకోలేక కూడా వెర్రిగా ప్రవర్తిస్తాయన్నది అప్పటి అధికారుల ఆలోచన. అయితే ఈ ఏడాది కుక్కల దప్పిక తీర్చేందుకు అలాంటి ప్రయత్నమేదీ జరగకపోవటం గమనార్హం. ఏది ఏమైనా వీధికుక్కలతో సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

ఫతేనగర్, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ ఎల్‌ఐజీ 72 వద్ద నెల రోజుల క్రితం మ్యాన్‌హోల్ కూలిపోవడంతో గొయ్యి తీసి చుట్టూ బారికేడ్లు పెట్టిన అధికారులు ఇంతవరకు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని ఎల్‌ఐజీ కాలనీవాసులు చెబుతున్నారు. రాత్రి సమయంలో ఈ మార్గం గుండా వస్తున్న వాహనదారులు, పాదచారులు అదుపుతప్పి పడిపోతున్నారని, ఈ విషయాన్ని జలమండలి అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మ్యాన్‌హోల్‌ను మూయించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



మూత లేకుండా ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్

'మెట్రో' సర్వీస్ రోడ్డు అస్తవ్యస్తం

- పైప్‌లైన్ కోసం తవ్వకాలతో అధ్వానంగా తయారైన వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



గుంతలమయంగా మారిన కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ సర్వీస్ రోడ్డు



కూకట్‌పల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): మెట్రో స్టేషన్ వద్ద సర్వీస్ రోడ్డు అధ్వానంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. ముంబై జాతీయ రహదారి ఆనుకొని కూకట్‌పల్లిలో మెట్రోస్టేషన్ ఉంది. ఈ స్టేషన్ వద్ద మియాపూర్ నుంచి బాలానగర్ వైపు వెళ్లే మార్గంలోని సర్వీస్ రోడ్డు గుంతల పడి అస్తవ్యస్తంగా తయారైంది. స్థానికులు ద్విచక్ర వాహనాలపై ఈ రోడ్డుపైనే మెట్రో స్టేషన్‌కు వచ్చి ఇక్కడే తమ వాహనాలను పార్కింగ్ చేసి మెట్రో రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ముంబై హైవేపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే, ఈ రోడ్డుపై ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయంలో ద్విచక్ర వాహనదారులు మెట్రో సర్వీస్ రోడ్డు మీదుగా ప్రయాణిస్తుంటారు.

డ్రైనేజీ పైప్‌లైన్ కోసం తవ్వడంతో..

కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ సర్వీస్ రోడ్డులో మురుగునీరు సమస్య తలెత్తడంతో జలమండలి అధికారులు అక్కడ తవ్వకాలు జరిపి పైప్‌లైన్ వేసి సమస్యను పరిష్కరించారు. అయితే, అప్పటి నుంచే అక్కడే సమస్య మొదలైంది. పని పూర్తయ్యాక తాత్కాలికంగా మట్టిని పూడ్చి టైల్స్ వేయకుండా వదిలేశారు. దీంతో అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు తవ్వకాలు చేసిన చోట మట్టికొట్టుకుపోయి సర్వీస్‌రోడ్డు గుంతలమయంగా మారింది. రోడ్డు అధ్వానంగా మారినప్పటికీ ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో చాలా మంది ద్విచక్ర వాహనదారులు ఇదే రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. సర్వీసు రోడ్డుపై తవ్విన ప్రాంతంలో గతంలో మాదిరిగా టైల్స్ ఏర్పాటు చేయడంతో పాటు గుంతలను పూడ్చాలని అధికారులను వాహనదారులు కోరుతున్నారు.

గుంతలు పూడ్చేది ఎవరు?

'మెట్రో'కు సంబంధించిన అభివృద్ధి పనులు పూర్తిగా హైడ్రా అధికారుల పర్యవేక్షణలో జరిగాయని జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులు అంటున్నారు. డ్రైనేజీ పైప్‌లైన్ పని కోసం సర్వీస్ రోడ్డును తవ్వింది జలమండలి అధికారులు. గుంతలు పడ్డ ఈ రోడ్డు గు రించి జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ అధికారులను 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నిస్తే ఏ విభాగం అధికారులు బాగు చేయించాలనేదానిపై స్పష్టం ఇవ్వలేకపోతున్నారు.



రోడ్డును తవ్వి పక్కన పడేసిన సిమెంట్, ఇటుకలు

వర్షాకాలం వస్తే మరిన్ని ఇబ్బందులు

మెట్రో సర్వీస్‌రోడ్డులో నిత్యం వేలాది మంది ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేస్తుంటారు. గుంతలమయంగా మారిన ఈ రోడ్డు వర్షకాలంలో వరద నీటితో నిండిపోతుందని, గుంతల లోతును అంచన వేయలేక వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వర్షాకాలం ప్రారంభం కాక ముందే మెట్రో సర్వీస్ రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

'మెట్రో'కు సంబంధించిన అభివృద్ధి పనులు పూర్తిగా హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కొనసాగాయి. అనంతరం అక్కడ జలమండలి అధికారులు పైప్‌లైన్ పనులు చేపట్టడంతో సర్వీస్‌రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. అధికారులందరితో సమన్వయం చేసుకుని మెట్రో సర్వీస్ రోడ్డుకు మరమ్మతులు చేపడతాం.

\- గోవర్ధన్, ఈఈ, కూకట్‌పల్లి సర్కిల్

ప్రమాదాలు జరగకముందే స్పందించాలి



కూకట్‌పల్లి పరిధిలో చాలా రోడ్లు గుంతలమయంగా మారాయి. దాంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మెట్రో సర్వీస్‌రోడ్డులో ఉన్న గుంతల వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ రోడ్డుకు మరమ్మతులు పూర్తి చేయాలి.

\- హుడిగి మహేశ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు, కూకట్‌పల్లి డివిజన్

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

నల్లచెరువు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం ● త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



నల్లచెరువు వద్ద జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అధికారులు

కూకట్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): మరికొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కాబోతుందని, దానికి తగ్గట్టుగా నల్లచెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. బుధవారం పలువిభాగాల అధికారులతో కలిసి నల్లచెరువులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండకుండా పైప్‌లైన్ నిర్మాణం, రిటర్నింగ్ వాల్ చేపట్టి దిగువకు నీరు వేళ్లే విధంగా పనులు పూర్తిచేయాలన్నారు. పనులు కొనసాగుతున్న సమయంలో మురుగునీటి పైప్‌లైన్ విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్, హైడ్రా అధికారులు సమన్వయంతో పనులు పూర్తిచేయాలని సూచించారు. వర్షం కురిసిన సమయంలో ప్రతి నీటిబొట్టు చెరువులోకి వెళ్లేలా పైప్‌లైన్, నాలా పనులు చేపట్టాలన్నారు. బతుకమ్మ ఘాట్ ఏర్పాటుతో పాటు సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగరాజు, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు చిన్నారెడ్డి, నిఖిల్‌రెడ్డి, నాగప్రియ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, నగదు పురస్కారం అందుకుంటున్న బాలానగర్ సీఐ నర్సింహరాజు

డీజీపీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సీఐ నర్సింహరాజు

బాలానగర్, మే 21(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ టి.నర్సింహరాజు ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా బుధవారం డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రం, నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఉదయం 10 గంటలకు లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన 10 మంది సీఐలకు పుస్కారాలను అందజేశారు. కొద్ది రోజుల క్రితం డీజీపీ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సీఐల పనితీరుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు 9వ స్థానం దక్కిన విషయం విధితమే. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలుస్తుండడంతో తనకెంతో సంతృప్తినిస్తోందన్నారు. సైబర్ క్రైమ్స్‌ను నివారిస్తూ మోసపోయిన వారి డబ్బులను తిరిగి రాబట్టడం, సెల్‌ఫోన్‌ల రికవరీలో దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ నెంబర్-1 స్థానంలో నిలిచినందుకు గర్వంగా ఉందన్నారు. ఇదంతా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసులు కలిసికట్టుగా సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. ఉత్తమ హౌజ్ ఆఫీసర్‌లుగా ఎంపికైన వారిని మిగతా పోలీసులు ఆదర్శంగా తీసుకుని పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పురస్కారాన్ని దక్కించుకున్న సీఐ నర్సింహరాజును ఆయన అభినందించారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



ఫతేనగర్‌లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు సూరజ్ తివారీతో డివిజన్ నాయకులు



హస్మత్‌పేటలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యాదగిరి తదితరులు

ఫతేనగర్, మే 21(ఆంధ్రజ్యోతి): ఆధునిక భారత దేశానికి పునాదులు వేసి, దేశం కోసమే బతికిన మహానేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని ప్రజలు మర్చిపోలేదని ఫతేనగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రొటోకాల్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారీ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఫతేనగర్‌లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవి, మధు, చిటకోరు కృష్ణ, వినయ్ ముదిరాజ్, జహంగీర్, భరత్‌నగర్ సీనియర్ నాయకుడు అశోక్ పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లిలో..

ఓల్డుబోయినపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దండుగుల యాదగిరి, కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు. డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

హైదర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో సెల్‌టవర్‌ఎక్కి హల్‌చల్ చేసిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నడింగూడెం గ్రామానికి చెందిన బత్తుల రాము వసంత్‌నగర్‌లోని ఆర్‌ఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీ నిర్మించే ఇళ్లను రాము సబ్ కాంట్రాక్ట్ తీసుకుని పనులు చేస్తుంటాడు. అయితే వీరి మధ్య లెక్కలో తేడాలు రావడంతో కంపెనీ యజమాని సత్యనారాయణ రాముకు ఇవ్వాల్సిన డబ్బులు నిలిపివేశాడు. తనకు రావాల్సిన డబ్బులు అడిగి విసుగుచెందిన రాము బుధవారం మధ్యాహ్నం హైదర్‌నగర్ రెయిన్‌బో ఆస్పత్రి వద్ద ఉన్న సెల్ టవర్ ఎక్కి తనకు సత్యనారాయణ ఇవ్వాల్సిన రూ.8లక్షలు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి రామును కిందకు దింపి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీసులు ఆర్‌ఎల్ కంపెనీ యజమాని సత్యనారాయణను పిలిపించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించగా అతను సరిగా స్పందించలేదు. పోలీసులు సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారు.



సెల్‌టవర్ ఎక్కిన రాము (సర్కిల్‌లో)



బోడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

ఘనంగా బోడ్రాయి ప్రతిష్ఠ

హైదర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ గ్రామంలో భాస్కర్ గురుస్వామి ఆధ్వర్యంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఉదయం పీఠపూజ, గర్తన్యాసం, రత్నాన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేకం వైభవోపేతంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం 6.30 గంటలకు శివపార్వతుల దివ్య కల్యాణ మహోత్సవం, అనంతరం కాలనీలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎర్రవెల్లి సతీష్‌రావు, నీరుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



పెడల్స్ విరిగిపోయిన ఎయిర్‌వాకర్

ఓపెన్ జిమ్‌లో పరికరాలు ధ్వంసం

అల్లాపూర్, మే 20(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్ 'రాక్ గార్డెన్' పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోని వ్యాయామ పరికరాల పరిస్థితి అధ్వానంగా ఉంది. పరికరాల నిర్వహణ సరిగ్గా లేక ఫిట్‌నెస్ ఔత్సాహికులు వాటిని ఉపయోగించలేకపోతున్నారు. ఓపెన్ జిమ్‌లోని అనేక పరికరాలు విరిగిపోయి నెలలు గడుస్తున్నా పట్టించుకునేవారే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఎలిప్టికల్ క్రాస్ ట్రైనర్' పరికరమైతే అక్కడికొచ్చే చిన్నారులకు ప్రమాదకరంగా మారింది. రాక్ గార్డెన్ పార్కులో ఉన్న పరికరాలన్నీ దాదాపు ఇలాంటి పరిస్థితిలోనే ఉన్నాయి.



విరిగిపోయిన 'ఎలిప్టికల్ క్రాస్ ట్రైనర్' పరికరం

నిరుపయోగం.. బయో టాయిలెట్లు

అల్లాపూర్, మే 20(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం ప్రీ-ఫ్యాబ్ లేదా బయో టాయిలెట్లను ఏర్పాటు చేశారు. కొన్నాళ్ల వాటి నిర్వహణ బాగున్నప్పటికీ, ఆ తరువాత వాటికి ప్రాధాన్యం తగ్గింది. నిర్వహణ సరిగ్గా లేక, మరుగు దొడ్లకు ప్రధాన అవసరం అయిన నీటిని సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతో జనం వాటిని వినియోగించడం లేదు. అయితే ఇటీవలి కాలంలో వాటి పరిస్థితి మరీ దిగజారింది. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన బయో టాయిలెట్లు నిరుపయోగంగా ఉండటంపై ప్రజలు మండిపడుతున్నారు.



రాక్ గార్డెన్ పార్కు వద్ద నిరుపయోగంగా ఉన్న బయోటాయిలెట్



అల్లాపూర్ బ్యాంక్ కాలనీ రోడ్డులో..


బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ

హైదర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ గ్రామంలో భాస్కర్ గురుస్వామి ఆధ్వర్యంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఉదయం పీఠపూజ, గర్తన్యాసం, రత్నాన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేకం వైభవోపేతంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం 6.30 గంటలకు శివపార్వతుల దివ్య కల్యాణ మహోత్సవం, అనంతరం కాలనీలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎర్రవెల్లి సతీష్‌రావు పాల్గొన్నారు.

నేడు హనుమాన్ జయంతి వేడుకలు

హైదర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం బాలాజీనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గూడెపు కొండల్‌రావు తెలిపారు. ఉదయం 6 గంటలకు అభిషేకం, 11 గంటలకు ఆకుపూజ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని సూచించారు.

కొండాపూర్ జిల్లా ఆస్పత్రి ఆధునికీకరణకు చర్యలు

గచ్చిబౌలి, మే 21(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ జిల్లా ఆస్పత్రిని త్వరలో ఆధునికీకరించనున్నారు. ప్రైవేటు హాస్పిటల్స్‌కు దీటుగా అన్ని రకాల వసతులు కల్పించడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో భాగంగా రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ బుధవారం జిల్లా ఆస్పత్రిని పరిశీలించారు. ఆస్పత్రిలో ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో అధ్యయనం చేశారు. ఆస్పత్రి ఆవరణను పూర్తిగా ఆధునీకరించాలని, పార్కింగ్ సదుపాయం పెంచాలని, పోలీస్ ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలని, రోగుల సౌకర్యం కోసం క్యాంటీన్, వెయిటింగ్‌హాల్, మరుగుదొడ్ల సౌకర్యం ఆధునీకరించాలని పలువురు వైద్యులు ఆయనకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆధునికీకరణకు రంగారెడ్డి జిల్లాలో మూడు ఆస్పత్రులు ఎంపికయ్యాయని, కొండాపూర్ జిల్లా ఆస్పత్రి, వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి, షాద్‌నగర్ ఏరియా ఆస్పత్రులు ఎంపికైనట్లు తెలిపారు. రోగులు, వైద్యుల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ అనురాగిణిరెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైద్యులు, పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

హైదర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక విప్లవ రూపకర్త స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం కేపీహెచ్‌బీ కాలనీలోని రాజీవ్ సర్కిల్ వద్ద డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ కృషి చేశారని, దేశం అభివృద్ధి పథంలో దూసుకువెళ్లేలా అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, ఏ,బీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, సతీష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ సర్కిల్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ తదితరులు


హుడాకాలనీ నుంచి ఆర్టీసీ కాలనీకి వెళ్లే రోడ్డు పరిస్థితి


ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద మంజీరా రోడ్డు దుస్థితి

చిన్నపాటి వర్షానికే అధ్వానంగా రోడ్లు

చందానగర్, మే 21(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు గుంతలమాయంగా మారుతున్నాయి. దీంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మంజీరా రోడ్డు చందానగర్ బీఆర్ గ్యాస్ ఏజెన్సీ నుంచి హఫీజ్‌పేట్ ఆర్టీసీ కాలనీ వరకు పలు చోట్ల రోడ్డు గుంతలమయంగా మారడంతో పాటు కంకర తేలింది. గతంలో రోడ్డు పొడవునా మంజీరా పైప్‌లైన్ నిర్మాణం కోసం గుంతలు తవ్వి పూడ్చివేశారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న చిన్నపాటి వర్షానికే రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. చందానగర్ శ్రీదేవి థియేటర్ రోడ్డు సైతం గుంతలమయంగా మారింది. రాజేందర్‌రెడ్డి నగర్ కాలనీ రోడ్డులో డుగు మేర గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు పలు కాలనీల్లో తవ్వి వదిలేసిన రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. అధికారులు స్పందించి వర్షాకాలం రాకముందే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

హైదర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో సెల్‌టవర్ ఎక్కి హల్‌చల్ చేసిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామానికి చెందిన బత్తుల రాము వసంత్ నగర్‌లోని ఆర్ఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీ నిర్మించే ఇళ్లను రాము సబ్ కాంట్రాక్ట్ తీసుకుని పనులు చేస్తుంటాడు. అయితే వీరి మధ్య లెక్కలో తేడాలు రావడంతో కంపెనీ యజమాని సత్యనారాయణ రాముకు ఇవ్వాల్సిన డబ్బులు నిలిపివేశాడు. తనకు రావాల్సిన డబ్బులు అడిగి విసుగుచెందిన రాము బుధవారం మధ్యాహ్నం హైదర్‌నగర్ రెయిన్‌బో ఆస్పత్రి వద్ద ఉన్న సెల్ టవర్ ఎక్కి తనకు సత్యనారాయణ ఇవ్వాల్సిన రూ.8లక్షలు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి రామును కిందకు దింపి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీసులు ఆర్ఎల్ కంపెనీ యజమాని సత్యనారాయణను పిలిపించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించగా అతను సరిగా స్పందించలేదు. పోలీసులు సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారు.


సెల్‌టవర్ ఎక్కిన రాము(సర్కిల్‌లో)

ఎమ్మెల్యే పూజలు


మాదాపూర్ డివిజన్ పరిధిలోని చిన్న పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు శ్రీనివాస్‌యాదవ్, జంగయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

- మియాపూర్, మే 21(ఆంధ్రజ్యోతి)


ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని తన కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బోస్

హిందుత్వం పేరుతో బీజేపీ రాజకీయం: సీపీఐ

జీడిమెట్ల, మే 21 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్‌లో సీపీఐ అనేక పోరాటాలు చేసి ఎన్నో బస్తీలను నెలకొల్పిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీఎస్ బోస్ అన్నారు. సీపీఐ కుత్బుల్లాపూర్ మండల 4వ సభ షాపూర్‌నగర్‌లోని ఏఐటీయూసీ పొట్లూరి నాగేశ్వరరావు భవన్‌లో బుధవారం జరిగింది. మండల కార్యదర్శి ఉమామహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి బోస్‌తో పాటు జాతీయ సమితి సభ్యులు యూసుఫ్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, హరినాథ్ స్వాము హాజరై ప్రసంగించారు. బీజేపీ వచ్చాక అన్ని పోర్ట్‌లను అధానీకి ఇవ్వడం వల్లే దేశంలోకి డ్రగ్స్ విచ్చల విడిగా వస్తున్నాయని, హిందుత్వం పేరుతో బీజేపీ రాజకీయం చేస్తూ హిందువులను ట్యాక్స్‌ల పేరుతో దోపిడీ చేస్తూ.. బడా వ్యాపారులకు లాభం చేకూరుస్తోందని ఆరోపించారు. కార్మికులు ఐక్యతతో ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకొనేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు,మహిళలు, కార్మికులు పాల్గొన్నారు.



గాజులరామారం డివిజన్‌లోని ఉషోదయ కాలనీ ఫేజ్-1 నూతన సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డిలను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.

పేట్‌బషీరాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి)



మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయిస్తున్న సుకృతారెడ్డి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

నిజాంపేట్, మే 21 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 'ఓల్డ్ కాకతీయ హిల్స్ రోడ్డులో మురుగు నీటి కష్టాలు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తా కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం కమిషనర్ సాబేరు అలీ ఆదేశాలు మేరకు శానిటేషన్ అధికారి సుకృతారెడ్డి ఎక్సకవేటర్, పారిశుధ్య కార్మికులను తీసుకెళ్లి డయాగ్నిక్ సెంటర్ ముందు నిలిచిన డ్రైనేజీని శుభ్రం చేయించారు. అదే విధంగా అక్కడ ఉన్న మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయించారు. కార్పొరేషన్ పరిధిలో ఇలాంటి సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే తాము వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని సుకృతారెడ్డి అన్నారు.



శ్రీనివాస్‌నగర్‌లో యాక్సిస్ బ్యాంక్ ఏటీఎం ఎదురుగా..



సుదర్శన్‌రెడ్డినగర్‌లో బేకరీ వద్ద



వెంకటేశ్వరనగర్‌లో ఒరిగిన స్తంభం

రోడ్లపై విద్యుత్ స్తంభాలు..

పొంచి ఉన్న ముప్పు

కుత్బుల్లాపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి విద్యుత్ అధికారుల పనితీరు ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాల క్రితం పాతిన స్తంభాలు పక్కకు ఒరిగిపోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. అవి ఎప్పుడు కూలి ఎవరి ప్రాణాలను తీస్తాయోనని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో..

- కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌లోని యాక్సిస్ బ్యాంకు ఎదురుగా రోడ్డుపై స్తంభం ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఉదయం సాయంత్రం వేళల్లో ఒక వాహనం వెళ్తున్నప్పుడు మరో వాహనం వెళ్లేందుకు కాసేపు ఆగాల్సి వస్తోంది.
- అంబేడ్కర్‌నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి చింతల్ వైపు వెళ్లే మూల మలుపులో రోడ్డుపైనే స్తంభాలున్నాయి. మలుపు తిరిగే క్రమంలో వాహనదారులు స్తంభాన్ని ఢీకొనే అవకాశముంది.
- చింతల్ నుంచి కాకతీయనగర్ వెళ్లే రోడ్డులో బెంగళూరు బేకరీ ఎదురుగా స్తంభం ప్రమాదకరంగా ఉంది.
- సుదర్శన్‌రెడ్డినగర్, వెంకటేశ్వరనగర్ మూలమలుపులో ఉన్న స్తంభాన్ని రాత్రి సమయంలో వాహనదారులు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు.
- వెంకటేశ్వరనగర్ నుంచి కుత్బుల్లాపూర్ వెళ్లే ప్రధాన రోడ్డు నెంబర్ 8 వద్ద పాత స్తంభం ఒరిగిపోవడంతో కొత్త స్తంభం ఏర్పాటు చేశారు. అయితే, పాత స్తంభాన్ని తొలగించకపోవడంతో అది ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

హైదర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో సెల్‌టవర్‌ఎక్కి హల్‌చల్ చేసిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామానికి చెందిన బత్తుల రాము వసంత్‌నగర్‌లోని ఆర్‌ఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీ నిర్మించే ఇళ్లను రాము సబ్ కాంట్రాక్ట్ తీసుకుని పనులు చేస్తుంటాడు. అయితే వీరి మధ్య లెక్కలో తేడాలు రావడంతో కంపెనీ యజమాని సత్యనారాయణ రాముకు ఇవ్వాల్సిన డబ్బులు నిలిపివేశాడు. తనకు రావాల్సిన డబ్బులు అడిగి విసుగుచెందిన రాము బుధవారం మధ్యాహ్నం హైదర్‌నగర్ రెయిన్‌బో ఆస్పత్రి వద్ద ఉన్న సెల్‌టవర్ ఎక్కి తనకు సత్యనారాయణ ఇవ్వాల్సిన రూ.8లక్షలు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి రామును కిందకు దింపి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీసులు ఆర్‌ఎల్ కంపెనీ యజమాని సత్యనారాయణను పిలిపించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించగా అతను సరిగా స్పందించలేదు. పోలీసులు సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారు.

పిల్లర్లతోనే సరి!

- మూడేళ్లైనా పూర్తికాని కమ్యూనిటీ హాల్ నిర్మాణం

- మధ్యలోనే పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- త్వరగా పూర్తి చేయాలని కోరుతున్న ఇందిరానగర్ వాసులు



పనులునిలిచి పోయిన కమ్యూనిటీహాల్

పేట్‌బషీరాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడం సమావేశాలు, శుభకార్యాలు నిర్వహించుకొనేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీలో 60 గజాల స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 2022లో రూ.18 లక్షలను మంజూరు చేశారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ బేస్‌మెంట్, పిల్లర్లు, బోరు వేసి నిధులు సరిపోలేదంటూ పనులను మధ్యలో వదిలేశాడు. కమ్యూనిటీ హాల్ పనులు జరగడం లేదని బస్తీవాసులు పలుమార్లు అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో ఇప్పటికీ పునాదులు, పిల్లర్లు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయని, కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేద్దామనే ఆలోచన అధికారుల్లో కనిపించడం లేదని అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శిథిలావస్థకు చేరిన కిటికీలు, తలుపులు

నిర్మాణం పూర్తి కాకముందే కాంట్రాక్టర్ కిటికీలు, తలుపులు తీసుకొచ్చి అక్కడ పడేశాడని, అవి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చెదలు పట్టి శిథిలావస్థకు చేరాయని స్థానికులు తెలిపారు. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా వేలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మద్యం ప్రియుల తిష్ట

రాత్రివేళల్లో కొందరు ఆకతాయిలు కమ్యూనిటీ హాల్ పునాదులపై కూర్చొని మద్యం తాగి ఖాళీ బాటిళ్లను అక్కడే పడేస్తున్నారని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా వారు ఆ మార్గంలో వెళ్లే వారితో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని పలువురు తెలిపారు.

చెత్త.. దుర్వాసన

రెండేళ్లుగా కమ్యూనిటీ హాల్ పనులు చేయకుండా ఖాళీగా పడి ఉండటంతో చుట్టు పక్కల వారు చెత్తను పడవేస్తున్నారు. బోరు నీటి సంపు కోసం తవ్విన గుంత కూడా చెత్తతో నిండి పోయింది. ఆ ప్రాంతంలో చెత్త రోజుల తరబడి ఉండటంతో దుర్వాసన వస్తోందని స్థానికులు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



పనులునిలిచి పోయిన కమ్యూనిటీహాల్

ప్రజాప్రతినిధులైనా పట్టించుకోవాలి

బస్తీల్లో పాదయాత్రలు చేసినప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులు 'సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి' అని అంటున్నారు.. తీరా తీసుకుపోతే ఒక్క సమస్యను కూడా పరిష్కరించడం లేదు. మా కాలనీలో కమ్యూనిటీ హాల్ అందుబాటులో లేక సమావేశాలు, శుభకార్యాల నిర్వహించుకొనేందుకు ఇబ్బంది పడుతున్నాం. కనీసం ప్రజాప్రతినిధులైనా పట్టించుకొని మా బస్తీలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకురావాలి.

-రాజు, ఇందిరాగాంధీనగర్



పద్మానగర్ నుంచి పాపయ్యయాదవ్ నగర్‌కు వెళ్లే రోడ్డులో ..



వాజ్‌పాయ్ నగర్, సంజీవయ్యనగర్ చౌరస్తాలో గుంతల్లో నిలిచిన నీరు

దంచికొట్టిన వాన

- రోడ్లపై నిలిచిన నీరు
- రాకపోకలకు ప్రజల ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో బుధవారం కురిసిన వర్షానికి అంతర్గత రహదారులపై నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు అవస్థలు పడ్డారు. ప్రజా సంక్షేమం కోసమని లక్షల రూపాయలు వెచ్చించి, సీసీ రోడ్లు వేయిస్తున్న అధికారులు వరద నీరు వెళ్లేందుకు ఎందుకు ప్రణాళికలు రూపొందించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేస్తున్న సిమెంట్ రోడ్లు మూణ్నాళ్లకే గుంతలు పడుతున్నాయని, వాటిలో వర్షం నీరు నిలిచి, లోతు తెలియక ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. రోడ్లు వేసిన కొద్ది రోజులకే తాగునీరు, డ్రైనేజీ పైప్ లైన్ల కోసమని వాటిని తవ్విపోయడం, మళ్లీ మరమ్మతులు పేరిట ప్రజాధనం లూటీ చేయడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు వేసే ముందే వరద నీరు తరలింపునకు చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతుంటారు.



శ్రీనివాస్‌నగర్‌లోని మెడికల్ షాపు ఎదురుగా..

ఉక్కపోత నుంచి ఉపశమనం

షాపూర్‌నగర్, మే 21(ఆంధ్రజ్యోతి): మండుటెండలో ఒక్కసారిగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి అప్పటి వరకు ఉక్కపోతతో ఇబ్బందిపడ్డ ప్రజలు ఉపశమనం పొందారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండకాసింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. రోడ్లపై నీరు చేరడంతో రాకపోకలకు జనం ఇబ్బంది పడ్డారు. ఎండా కాలంలోనే ఇలా వానలు కురుస్తుంటే.. వర్షాకాలం మొదలయ్యాక వర్షాలు స్థాయిలో కురుస్తాయోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా సుర్రు మంటున్న ఎండ నుంచి జనానికి అకాల వర్షంతో ఉపశమనం లభించిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.



జూన్ 10 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు

- నియోజకవర్గానికి రావాల్సినవి 1,26,175
- ఇప్పటి వరకు వచ్చినవి 86,110

దుండిగల్, మే 21 (ఆంధ్రజ్యోతి) : పాఠ్య పుస్తకాలు వచ్చేశాయి. వచ్చే నెల 12న పాఠశాలలు పున: ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలను అందించేందుకు విద్యాశాఖాధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నెల 10న పుస్తకాలు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్, గండిమైసమ్మ, కుత్బుల్లాపూర్ మండలాలు ఉన్నాయి. 85 ప్రాథమిక, 21 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ మూడు మండలాలకు కలిపి 1,26, 175 పుస్తకాలు రావాల్సి ఉండగా 86,110 వచ్చాయి. ఇంకా 40,065 పుస్తకాలు రావాల్సి ఉంది.

సాంకేతిక విప్లవానికి నాంది.. రాజీవ్‌గాంధీ

- కొలన్ హన్మంత్‌రెడ్డి



రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

నిజాంపేట్, మే 21 (ఆంధ్రజ్యోతి) : దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి హన్మంత్‌రెడ్డి, పలువురు కాంగ్రె పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత రాజీవ్‌గాంధీదేని అన్నారు. దేశంలో బీదరికాన్ని పారదోలి, సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువ లేమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శ్రావణ్ కుమార్ ఎం.శ్రీనివాస్, సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలీ యాదవ్, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిర తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు

(షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి)



డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న బాలానగర్ సీఐ నర్సింహరాజు

అవార్డు అందుకున్న సీఐ నర్సింహరాజు

బాలానగర్, మే 21(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ టి.నర్సింహరాజు ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా బుధవారం డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రం, నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఉదయం 10 గంటలకు లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన 10 మంది సీఐలకు పుస్కారాలను అందజేశారు. కొద్ది రోజుల క్రితం డీజీపీ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సీఐల పనితీరుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు 9వ స్థానం దక్కిన విషయం విధితమే. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలుస్తుండడంతో తనకెంతో సంతృప్తినిస్తోందన్నారు. సైబర్ క్రైమ్స్‌ను నివారిస్తూ మోసపోయిన వారి డబ్బులను తిరిగి రాబట్టడం, సెల్‌ఫోన్‌ల రికవరీలో దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ నెంబర్-1 స్థానంలో నిలిచినందుకు గర్వంగా ఉందన్నారు. పురస్కారాన్ని దక్కించుకున్న సీఐ నర్సింహరాజును ఆయన అభినందించారు.

ఆరోగ్య కేంద్రానికి సుస్తీ!

- సమస్యల సుడిగుండంలో సూరారం కాలనీ యూపీహెచ్‌సీ
- మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్న రోగులు, సిబ్బంది



సూరారంకాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రం



బాత్రూమ్‌ల దుస్థితి ఇదీ

జీడిమెట్ల,మే21(ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సుస్తీ చేసింది. మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో సమస్యల సుడిగుండంలో కొట్టు మిట్టాడుతోంది. సూరారంకాలనీ పరిసర ప్రాంతాల్లో పేదలు ఎక్కువగా జీవిస్తున్నారు. ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకునే స్థోమత లేకపోవడంతో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికే వస్తారు. నిత్యం వందలాది మంది వచ్చి వైద్య సేవలు పొందుతారు. అయితే, ఆసుపత్రిలో ఒకే ఒక్క డాక్టర్ ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్ ఏదైనా పనిపై సెలవు పెడితే ఆరోజు ఆసుపత్రికి సెలవుగానే చూడాల్సి ఉంటోంది. ఆసుపత్రిలో తాగునీటి సదుపాయం లేదు, రోగులు కూర్చో డానికి కుర్చీలు లేవు. మూత్ర పరీక్షల కోసం వచ్చే రోగుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. బాత్రూమ్‌లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఆసుపత్రిలో సిబ్బంది, మందుల కొరత ఎక్కువగా ఉంది. ఎక్కువ శాతం బయట నుంచి తీసుకురావాలని వైద్యులు చీటీలు రాస్తున్నారు. ఉన్న సిబ్బంది కూడా సరైన సమయానికి విధులకు రాకపోవడంతో వారి కోసం రోగులు గంటల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఒకపక్క ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పెద్దఎత్తున నిధులు అందిస్తున్నామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మని ప్రకటనలు గుప్పిస్తుండగా, ఇక్కడి ఆసుపత్రి పరిస్థితి మాత్రం దారుణంగా మారింది. కనీసం చెత్తాచెదారాన్ని ఊడ్చేవారు కూడా లేకపోవడంతో మురికి కూపంలోనే ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. రోగులు కూర్చునే కుర్చీలు సరిగా లేకపోవడంతో రాళ్లుపెట్టి కూర్చోవాల్సి వస్తోంది.



కుర్చీ కింద పెట్టిన రాళ్లు

మద్యం ప్రియులకు అడ్డాగా..

సూరారం కాలనీ యూపీహెచ్‌సీ చీకటిపడితే గంజాయి, మద్యం ప్రియులకు అడ్డాగా మారుతోంది. నిత్యం ఇక్కడ గంజాయి తాగుతూ, మద్యం తాగి సీసాలను ఆసుపత్రి ఆవరణలోనే పడేస్తున్నారు. మద్యం మత్తులో ఆసుపత్రి సిబ్బందితో గొడవ పడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సిబ్బంది వాపోతున్నారు.

త్వరలోనే సమస్యల పరిష్కారం

సూరారం కాలనీ యూపీహెచ్‌సీలో సమస్యలు ఉన్న మాట వాస్తవమే. మద్యం ప్రియులతో రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. బాత్రూమ్‌లు అధ్వానంగా ఉన్నాయి. జీహెచ్‌ఎంసీ శానిటేషన్ అధికారులు బాత్రూమ్‌లను నిర్మిస్తామని చెబుతున్నా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉన్నతాధికారులను కోరాం. త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆశిస్తున్నాం.

- వైద్యాధికారి డాక్టర్ సిరనాజ్